# టాస్క్ పోరాట ఫలితమే తల్లిదండ్రులకు భరోసా చట్టం...

**– టాస్క్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్**
**– ముఖ్యమంత్రి చిత్ర పటానికి సీనియర్ సిటిజన్ల పాలాభిషేకం...**



జగిత్యాల మార్చి 24 (వుదయం ప్రతినిధి) తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కార్యవర్గాలు రాష్ట్ర అధ్యక్షులు పి నర్సింహా రావు ఆధ్వర్యంలో చేసిన పోరాట ఫలితమే మంత్రి వర్గం ఆమోదం తెలిపిన తల్లిదండ్రులకు సర్కారు భరోసా చట్టం అని టాస్క రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అన్నారు మంగళవారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ ఎంప్లాయిస్ అకౌంటబిలిటి అండ్ మానిటరింగ్ ఆఫ్ పేరెంటల్ సపోర్ట్ యాక్ట్ -2026 బిల్లును మంత్రి వర్గం ఆమోదించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి జిల్లా డివిజన్ మండలాల సీనియర్ సిటిజన్స్ సంఘాల ప్రతినిధులు పాలాభిషేకం చేశారు టాస్క జిల్లా కార్యాలయం ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ ఈ బిల్లు పరిధిలోకి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రైవేట్ ఉద్యోగు లతో పాటు ప్రజాప్రతినిధులను తీసుకురావడం టాస్క తరపున ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు రాష్ట్రంలోని దాదాపు 10.50 లక్షల మంది ప్రభుత్వ ప్రైవేట్ ఉద్యోగులు ఈ చట్టం పరిధి లోకి వస్తారని తల్లిదండ్రులకు కుమారుడు లేకపోతే ఉద్యోగం చేస్తున్న కూతుర్లు వారిని పోషించాల్సి ఉంటుందని కొడుకు మరణిస్తే ఉద్యోగి అయిన కోడలు పోషించాలని కోడలు ఉద్యోగి కాని పక్షంలో కొడుకు కు వచ్చే పెన్షన్ నుంచి అత్తా మామ లకు కొంత ఇవ్వాల్సి ఉంటుందని జిల్లా స్థాయిలో కలెక్టర్ దీనిని అమలు చేస్తారని అక్కడ న్యాయం జరుగక పోతే రాష్ట్ర స్థాయిలో కమిషన్ కు అప్పీల్ చేసుకోవచ్చని ఈ చట్టం అమలుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని తమ టాస్క తరపున ముఖ్య మంత్రి ని కోరుతున్నామన్నారు ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం రాష్ట్ర నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ జీఆర్ దేశాయ్ ఉపాధ్యక్షులు బొల్లం విజయ్ పూసాల అశోక్ రావ్ ఆర్గనైజ్ కార్యదర్శులు సత్యనారాయణ ఎండి యాకూబ్ జిల్లా ప్రతినిధులు కరుణ ఎండి ఇక్బల్ సయ్యద్ యూసుఫ్ నారాయణ బ్రహ్మయ్య డివిజన్ ప్రతినిధులు పబ్బా శివానందం వొజ్జల బుచ్చి రెడ్డి పట్టణ ప్రతినిధులు సింగం గంగాధర్ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇమామ్, మౌజన్‌ల గౌరవ వేతనాన్ని పెంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

**– ఆవాజ్ కమిటీ రాష్ట్ర సభ్యులు ముహమ్మద్ రహమతుల్లా**

గద్వాల మార్చి 24 (వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమాజంలో ఆధ్యాత్మిక మార్గదర్శకులుగా, క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచే వారు ఇమాములు, మౌజన్ లు. ఐదు పూటల నమాజ్ నిర్వహించడం, మసీదుల నిర్వహణను పర్యవేక్షించడంతో పాటు సామాజిక విలువలను పెంపొందించడంలో వీరి పాత్ర ఎంతో కీలకమైనది. మసీదులలో ఆధ్యాత్మిక సేవలు అందిస్తున్న ఇమామ్, మౌజన్ ల ప్రస్తుత ఆర్థిక పరిస్థితులు, పెరుగుతున్న నిత్యవసర ధరల దృష్ట్యా వీరికి అందుతున్న గౌరవ వేతనం ఏ మాత్రం సరిపోవడం లేదనేది చేదు నిజం. తెలంగాణ ప్రభుత్వం వక్ఫ్ బోర్డు ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వేలాది మంది ఇమామ్ మరియు మౌజన్ లకు నెలకు రూ, 5000/- గౌరవ భృతి అందజేస్తుంది. మసీదులలో నిరంతరం సేవలందించే వీరు, పూర్తిగా దీనిపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. గత కొన్నేళ్లుగా పెరుగుతున్న ధరలు, అద్దెలు, పిల్లల చదువులు మరియు వైద్య ఖర్చులను పరిగణనలోకి తీసుకుంటే, ఈ 5000/- రూపాయలతో కుటుంబ పోషణం భారంగా మారింది. కావున తక్షణమే తెలంగాణ ప్రభుత్వము పెంచే విధంగా చొరవ చూపాలని ఆవాజ్ కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తుంది. వేతన పెంపు ఎందుకు అవసరము ? 1) ఆర్థిక భద్రత : సమాజానికి సేవ చేసే వారికి కనీస ఆర్థిక భద్రత కల్పించడం, ప్రభుత్వము మరియు సమాజం బాధ్యత. గౌరవప్రదమైన వేతనం ఉంటేనే వారు మానసిక ప్రశాంతతతో తమ విధులను నిర్వహించగలరు. 2) ధరల పెరుగుదల : గత కొన్నేళ్లుగా గ్యాస్, పెట్రోలు మరియు నిత్యవసర వస్తువుల ధరలు రెట్టింపు అయ్యాయి. కానీ వేతనాలు మాత్రం మార్పు రాలేదు. 3) సకాలంలో చెల్లింపులు : కేవలం వేతనం పెంపు మాత్రమే కాకుండా, ప్రతి నెల ఒకటో తేదీనే నేరుగా వారి ఖాతాలో జమ అయ్యేలా చూడాలి. బకాయిల సమస్య లేకుండా చూడటం కూడా ఎంతో ముఖ్యం.



పక్కన ఉన్న తెలుగు రాష్ట్రం ఇమామ్, మౌజన్ ల గౌరవ భృతి అప్పటికప్పుడు సమీక్షిన్నా పెంచుతున్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం లో కూడా కనీసం రూ. 15,000/- వరకు వేతనాన్ని పెంచాలని ఆవాజ్ కమిటీ కోరుతుంది. ఆవాజ్ కమిటీ ప్రధాన డిమాండ్లు :- 1) సమాజానికి దిశా నిర్దేశం చేసే ఈ సేవకులకు కనీసం 15 వేల వరకు గౌరవ వేతనాన్ని పెంచాలి. 2) ప్రతినెల 1 వ తేదీనే నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమ చేయాలి. 3) పెండింగ్ లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలి. 4) ఇమామ్, మౌజనులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ వంటి ప్రభుత్వ పథకాల్లో ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలి. మతసామరస్యానికి ప్రత్యేకంగా నిలిచే తెలంగాణ రాష్ట్రంలో ఆధ్యాత్మిక సేవకులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను ప్రభుత్వం సానుభూతితో పరిశీలించాలి. వక్ఫ్ బోర్డు ఆదాయ మార్గాలను మెరుగుపరిచి లేదా బడ్జెట్ లో ప్రత్యేక కేటాయింపులు చేయడం ద్వారా ఇమాము మరియు మౌజన్ ల వేతనాలను పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తద్వారా వేలాది కుటుంబాలకు ఊరట లభిస్తుందని ఆవాజ్ కమిటీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

# వాహనాలు పెరిగినా విస్తరించని ఎర్రవల్లి రోడ్డు



అలంపూర్ మార్చి 24 (వుదయం ప్రతినిధి): నిత్యం వందలాది వాహనాలతో ఎర్రవల్లి గద్వాల రోడ్డు సందడిగా ఉంటుంది. రోజులు మారినా ఎర్రవల్లి రోడ్డు విస్తరించకపోవడంతో పలు ప్రమాదాలకు నిలయంగా మారింది. సింగిల్ రోడ్డు కావడంతో రాత్రివేళ వెళ్లే వారికి ఇబ్బందిగా మారింది. హైదరాబాద్ కర్నూల్ ప్రాంతాలకు వెళ్లేవారు ఈ మార్గం గుండా వెళ్లాల్సి ఉంటుంది. బస్సులు, లారీలు, కార్లు, ద్విచక్ర వాహనాలతో ఎల్లప్పుడు రద్దీగా ఉండే ఈ రోడ్డును అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయం. రోడ్డు వెడల్పు చేసి డివైడర్ ఏర్పాటు చేస్తే తప్ప ఈ రోడ్డుపై ప్రయాణించడం కష్టంగా మారింది. జాతీయ రహదారి నుండి రాయిచూర్ కు డబుల్ రోడ్డు వేస్తామన్న ప్రభుత్వం ఇప్పటివరకు పట్టించుకోకపోవడంతో ప్రయాణికులకు కష్టాలు తప్పడం లేదు. ఇంతేగాక ప్రతి మంగళ, శుక్రవారాలలో శ్రీ జమ్ములమ్మ దేవతకు దర్శనానికి వెళ్లే ప్రయాణికులు ఇబ్బంది పడాల్సి వస్తున్నది. ఇప్పటికైనా అధికారులు స్పందించి 18 కిలోమీటర్ల ఎరవల్లి రోడ్డును విస్తరించాలని కోరుతున్నారు.

# ప్రాథమిక పాఠశాలలను సందర్శించిన కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ప్రతాప్ రెడ్డి



గద్వాల మార్చి 24 (వుదయం ప్రతినిధి): గద్వాల జిల్లా ధరూర్ మండల పరిధిలోని పెద్దపాడు, చిన్నపాడు, పారుచర్ల పాఠశాలలను కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ప్రతాపరెడ్డి మంగళవారం సందర్శించడం జరిగింది. మొదటగా పెద్దపాడు పాఠశాలకు ప్రార్థన సమయంలో హాజరవడం జరిగింది. తదుపరి పాఠశాలలోని వివిధ రికార్డులను, ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశ బోధనలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనాని కూడా పరిశీలించడం జరిగింది. ఈనెల 30, 31 తేదీలలో మూడో తరగతి ఎఫ్ ఎల్ ఎస్ సర్వే పరీక్షకు మూడో తరగతి విద్యార్థులను సిద్ధం చేయాలని, ఎండ్ లైన్ మరియు ఎఫ్ఏ 4 పరీక్షలు నిర్వహించి, పరీక్షలకు సిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు చెప్పడం జరిగింది. వేసవికాలం వచ్చినందున విద్యార్థిని విద్యార్థులకు ఎక్కువగా నీళ్లు తాగేటట్టు ప్రోత్సహించాలని, అలాగే బడి విడిచిపెట్టిన తర్వాత ఎండలకు ఎక్కడ వెళ్లకుండా, బావుల దగ్గర గాని కుంటల దగ్గర గానీ, కాలువల దగ్గర గానీ, విద్యార్థులను ఈతకు వెళ్లకుండా తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు తెలపాలని చెప్పారు. అలాగే పాఠశాలకు ఉపాధ్యాయులు ప్రార్థన వేలకు హాజరుకావాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిబాబు, రవిగౌడ్, సరోజమ్మ, సిఆర్పి నర్సిములు, తదితర ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# కొండగట్టు శ్రీ చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలన...

**– జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**
**– జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



జగిత్యాల మార్చి 24 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు వద్ద ఏప్రిల్ 1వ తేదీ నుండి 3వ తేదీ వరకు నిర్వహించనున్న చిన్న హనుమాన్ జయంతి మహోత్సవాల ఏర్పాట్లను జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో కలిసి మంగళవారం పరిశీలించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మూడు రోజుల పాటు భారీ సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తుగా సమగ్ర భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూలైన్ల నిర్వహణను క్రమబద్ధీకరించాలని దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు ఆలయ పరిసర ప్రాంతాలు మాలవిరమణ ప్రాంతాలు క్యూలైన్లు పార్కింగ్ స్థలాలు వాహనాల రాకపోకలు జరిగే మార్గాల్లో విస్తృతంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు అదే విధంగా ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించి వాహనాల రాకపోకలు సజావుగా జరిగేలా సిబ్బందిని నియమించాలని అత్యవసర సేవలకు ఎటువంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# మార్చి 25 రైతు భరోసా దరఖాస్తుల గడువు పూర్తి

**– మండల వ్యవసాయ అధికారి జనార్ధన్**



అలంపూర్ మార్చి 24 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండల కేంద్రంలోని రైతు వేదిక నందు ఐజ మండల వ్యవసాయ అధికారి జనార్ధన్ సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా యాసంగి- 2025 సంవత్సరానికి సంబంధించినటువంటి గడువు తేదీ రేపటితో అనగా 25-03-2026 తో ముగియనున్నది, కాబట్టి రైతు సోదరులు తప్పకుండా ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలియజేశారు. మంగళవారం రైతుల నుండి రైతు భరోసా దరఖాస్తులు వ్యవసాయ అధికారులు స్వీకరించారు. రైతు భరోసా కీ కావలసిన పత్రాలు పట్టాదారు పొలం పాస్ పుస్తకం, బ్యాంకు పాస్ పుస్తకం ఆధార్ కార్డు అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో లు తేజస్విని, లోకరాజ్, విజయ్ కుమార్, జయన్న, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ సీట్ సాధించిన నవదీప్...

**– నవదీప్‌ని శాలువాతో సన్మానించి అభినందించిన జువ్వాడి కృష్ణారావు**



కోరుట్ల మార్చి 24 (వుదయం ప్రతినిధి) మల్లాపూర్ మండలం గుండంపల్లి గ్రామానికి చెందిన జక్కుల మధుబాబు లత దంపతుల కుమారుడు నవదీప్ కోరుట్ల మండలం ధర్మారం ఎంపీపీఎస్ పాఠశాలలో నాలుగవ తరగతి చదువుతున్నాడు ఇటీవల జరిగిన నవోదయ పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించి నవోదయ పాఠశాలలో సీటు సాధించిన సందర్భంగా మంగళవారం నవదీప్ ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు గుండంపల్లి గ్రామంలో గల వారి స్వగృహానికి వెళ్లి జక్కుల మధుబాబు లత దంపతుల సమక్షంలో నవదీప్ ను సన్మానించి అభినందించారు.

ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ జక్కుల మధుబాబు రాఘవపేట ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నారని ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు అందుతున్న విద్యను స్వయంగా తెలిసిన వ్యక్తిగా ఆయన తన కుమారుని ధర్మారం ఎంపీపీఎస్ పాఠశాలలో నవోదయ కోచింగ్ కు అందించి పరీక్షలు రాయించడం వల్ల ఇటీవల వెలువడిన పరీక్ష ఫలితాల్లో వారి కుమారుడు ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు మల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వనతడుపుల పుష్పలత నర్సయ్య స్థానిక సర్పంచ్ దప్పుల పద్మ నర్సయ్య మాజీ సర్పంచ్ మామిడి లక్ష్మారెడ్డి సిరికొండ గంగారెడ్డి బెజ్జారపు శ్రీనివాస్ అంతడుపుల గంగాధర్ చింటూ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల డిపో నుండి అరుణాచలం గిరిప్రదక్షిణకు సూపర్ లగ్జరీ ప్రత్యేక బస్సు...

కోరుట్ల మార్చి 24 (వుదయం ప్రతినిధి) తేదీ 1 4 2026 (బుధవారం) పౌర్ణమిని పురస్కరించుకొని అరుణాచలంలో గిరి ప్రదక్షణ చేయాలనుకునే భక్తుల కొరకు కోరుట్ల డిపో నుండి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు బయలుదేరుతున్నది ఈ బస్సు 30 3 2026 (సోమవారం) సాయంత్రం 4 గంటలకు కోరుట్ల డిపో నుండి బయలుదేరి 31 3 2026 (మంగళవారం) రోజున కాణిపాకం గోల్డెన్ టెంపుల్ దర్శనం చేసుకుని 1 4 2026 (బుధవారం) ఉదయం అరుణాచలం చేరుకొని గిరి ప్రదక్షణ అరుణాచలేశ్వరుని దర్శన అనంతరం అదే రోజు రాత్రి బయలుదేరి 2 4 2026 (మంగళ వారం) మహానంది జోగులాంబ శక్తిపీఠం దర్శనం చేసుకొని సాయంత్రం వరకు కోరుట్ల కు తిరిగి వచ్చును ఇట్టి టూర్ ప్యాకేజీ ధర ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజనం రాత్రి అల్పాహారం కలుపుకొని పెద్దలకు 5500 రూపాయలు పిల్లలకు 4180 రూపాయలు గా సంస్థ నిర్ణయించడం జరిగింది మరిన్ని వివరాల కొరకు 9963961503 , 9440485576 నెంబర్లను




సంప్రదించగలరని కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు జిల్లా పోలీసులు ప్రత్యేక చర్యలు...

జగిత్యాల మార్చి 24 (వుదయం ప్రతినిధి) జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా కోర్టు సబ్ కోర్టు ప్రాంగణాలలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడం కోసం బాంబ్ డిస్పోజల్ టీం పోలీసు జగిలాల తో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు తనిఖీల సమయంలో ప్రవేశ నిష్క్రమణ మార్గాలు పార్కింగ్ స్థలాలు కోర్టుల పరిసర ప్రాంతాలను ఒక్కొక్కటిగా పరిశీలించారు అనుమానాస్పద వస్తువులు ప్యాకేజీలు సంచులు లేదా భద్రతకు ముప్పు కలిగించే అంశాల పై ప్రత్యేక తనికి నిర్వహించారు ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ తెలిపారు ఈ తనిఖీల్లో బాంబ్ డిస్పోజల్ టీం డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు



# ప్రైవేట్ ఆస్పత్రులు స్కానింగ్ సెంటర్ ల ఆకస్మిక తనిఖీ..

**– నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవు...**
**– జగిత్యాల జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి**

కోరుట్ల మార్చి 24 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల పలు ప్రైవేట్ ఆసుపత్రులను స్కానింగ్ సెంటర్లను జగిత్యాల డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ ఆస్పత్రులు నిబంధనలు పాటించాలని అతిక్రమించిన వారిపై క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ఆసుపత్రులు క్లినిక్స్ వంటి వైద్య సంస్థలు ప్రభుత్వ నియమాల ప్రకారం నమోదు అయి ప్రమాణాలకు అనుగుణంగా సేవలు అందించాలి అనే చట్టం ను పి సి పి ఎన్ డి టి యాక్ట్ గర్భంలో ఉన్న శిశువు లింగాన్ని తెలుసుకోవడం లేదా చెప్పడం నిషేధించి ఆడ శిశువుల హత్యను నివారించడానికి రూపొందించిన చట్టాల ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు అనుమతుల కోసం రిజిస్ట్రేషన్ సమయంలో సమర్పించిన డాక్టర్ల ద్వారా నే వైద్య సేవలు అందించాలని కొత్తగాఎవరైనా వచ్చినట్లయితే రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ల లో మళ్ళీ జత చేయాలని అలా చేశాకే వారి సేవలు వినియోగించుకోవాలని తెలిపారు 1994 గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధిత చట్టం యాక్ట్ ప్రకారం లింగ నిర్ధారణ చేసి ఆడ మగ అని చెప్పడం చట్ట రీత్యా నేరమని మాత శిశు సంరక్షణ ఆయన పేర్కొన్నారు స్కానింగ్ సెంటర్లలో స్కానింగ్ మిషన్స్ డాక్టర్ల అర్హత ధ్రువీకరణ పత్రాలు దరఖాస్తు



చేసుకున్న విధంగానే ఉన్నాయా అని నిర్ధారించుకున్నారు ఫారం ఎఫ్ లు ప్రతినెల 5వ తారీఖు లోపు వారికి కేటాయించబడిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అందజేయాలని ఫారం ఎఫ్ లు ఆన్లైన్లో ఆఫ్లైన్లో ఒకే విధంగా ఉండాలన్నారు లింగ నిర్ధారణ చేసేటప్పుడు లింగ నిర్ధారణ చట్ట రీత్యా నేరం అలా చేసినచో కఠిన చర్యలు తీసుకోబడతాయని ఫ్లెక్సీ బోర్డులు ఫోం బోర్డులు ఏర్పాటు చేయవలెనని ఈ నిబంధనలు అతిక్రమించి లింగ నిర్ధారణ చేసినచో జరిమానా విధించబడడమే కాకుండా మూడు నెలల జైలు శిక్ష కూడా ఉంటుందని వైద్యుల యొక్క రిజిస్ట్రేషన్ కూడా రద్దు పరుచబడతాయని తెలిపారు ఈకార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి రాజేశం సూపర్వైజర్లు నాగభూషణం ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో పరిశ్రమలకు అనుమతులు ఇవ్వాలి.. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




**సూర్యాపేట, వుదయం**

జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు సకాలంలో అనుమతులు ఇవ్వాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో డీఐపీసీ, టీఎస్ ఐపాస్ కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్తపరిశ్రమల ఏర్పాటుకు దరఖాస్తులను పరిశీలించి సింగల్ విండో ద్వారా అనుమతులు మంజూరు చేయాలన్నారు. జిల్లాలో 36 పరిశ్రమలకు గాను 63 అప్రూవల్స్ వివిధ శాఖల ద్వారా వచ్చాయని వాటిని అధికారులు క్షేత్ర స్థాయి లో పరిశీలించి సంబంధిత అధికారులు నిబంధనల మేరకు ఆమోదించాలని కలెక్టర్ సూచించారు. ఎస్సీ, ఎస్టీ సంబంధించిన టీప్రైడ్ పథకం కింద 82 యూనిట్లు మంజూరు చేస్తూ తీర్మానించామన్నారు. సమావేశం లో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ టి. సీతారాం, కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ బి. యాదగిరి, డి.పి.ఓ. కె. యాదగిరి, యస్. సి డెవలప్మెంట్ అధికారి దయానంద రాణి, యస్. టి డెవలప్మెంట్ అధికారి కె. శంకర్, ఫ్యాక్టరీస్ ఇన్స్పెక్టర్ శ్రీదేవి గారు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కోదాడ బార్ అసోసియేషన్ ఎన్నికలకు నామినేషన్లు..



**కోదాడ, వుదయం**

కోదాడ బార్ అసోసియేషన్ ఎన్నికలకు నామినేషన్లను ప్రధాన ఎన్నికల అధికారి పాలేటి నాగేశ్వరరావు, సహాయ ఎన్నికల అధికారి మాధవరపు రామకృష్ణాలు మంగళవారం బార్ అసోసియేషన్ కార్యాలయంలో స్వీకరించారు. అధ్యక్ష పదవికి చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి ఒక్కరే నామినేషన్ వేయగా వైస్ ప్రెసిడెంట్ పదవికి ఉయ్యాల నరసయ్య, గాలి శ్రీనివాస్ నాయుడు, గట్ల నరసింహారావు, సంపేట సుధాకర్ జనరల్ సెక్రెటరీ పదవికి గట్ల నరసింహారావు, రామిశెట్టి రామకృష్ణ, సంపేట సుధాకర్, జాయింట్ సెక్రెటరీ పదవికి షేక్ జానీ పాషా, కోదూరు వెంకటేశ్వర్లు, లైబ్రరీ సెక్రటరీ పదవికి గాలి శ్రీనివాస్ నాయుడు, పిడతల హనుమంతరావు, ట్రెజరర్ పదవికి కోదూరు వెంకటేశ్వర్లు, ఎండి హుస్సేన్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ పదవికి వెంకటాచలం, హనుమంతరావు, లేడీ రిప్రజెంట్ పదవికి ధనలక్ష్మీ, దుర్గ పోటీలో ఉన్నారు. వీరితోపాటు 8 ఈసీ మెంబర్ పదవులకు పలువు అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

## మునుగోడు బిడ్డకు అరుదైన గౌరవం!

### ఫిన్‌లాండ్ విద్యా సదస్సులో మేఘారెడ్డికి ఆహ్వానం

**చండూరు/మునుగోడు, వుదయం**



నల్గొండ జిల్లా మునుగోడు మండలం కొంపల్లి గ్రామానికి చెందిన వెదిరె పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వెదిరె మేఘారెడ్డికి అరుదైన గౌరవం దక్కింది. దేశ రాజధాని న్యూఢిల్లీలోని ఫిన్‌లాండ్ రాయబారి కార్యాలయంలో నిర్వహించిన 'ఇండో-ఫిన్‌లాండ్ ఎడ్యుకేషన్ కనెక్ట్' కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత దేశంలోని ఫిన్‌లాండ్ రాయబారి కిమ్మో లాదేవిర్తాను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.తెలంగాణలో 'ఏఐ' విద్యపై దృష్టి:ప్రపంచంలోనే అత్యుత్తమ విద్యా ప్రమాణాలు కలిగిన ఫిన్‌లాండ్‌లో అమలు చేస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత విద్యా విధానాలను మన దేశంలో, ముఖ్యంగా తెలంగాణలో ఎలా ప్రవేశపెట్టాలనే అంశంపై రాయబారితో చర్చించినట్లు మేఘారెడ్డి తెలిపారు.గ్రామం నుంచి గ్లోబల్ వేదిక వరకు:దేశవ్యాప్తంగా కేవలం 42 మంది ప్రముఖ విద్యాసంస్థల చైర్మన్లు, సీఈఓలు హాజరైన ఈ సదస్సుకు.. తెలంగాణ రాష్ట్రం నుంచి మేఘారెడ్డికి ఆహ్వానం అందడం విశేషం. కొంపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి ఇటువంటి అంతర్జాతీయ స్థాయి విద్యా సదస్సులో పాల్గొనడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కోదాడలో హోటళ్లపై సివిల్ సప్లై అధికారుల మెరుపు దాడులు



**కోదాడ, వుదయం**

సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో పలు హోటళ్లపై సివిల్ సప్లై అధికారులు మంగళవారం మెరుపు దాడులు నిర్వహించారు. వాణిజ్య అవసరాలకు అక్రమంగా గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లు ఉపయోగిస్తున్నట్లు గుర్తించి పలు హోటళ్లలో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో సుమారు 30 గృహ వాణిజ్య గ్యాస్ సిలిండర్లను గుర్తించి స్వాధీనంచేసుకుని సంబంధిత హోటల్ యజమానులపై కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.ఈ దాడులలో జిల్లా అధికారి శ్రీనివాసరెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.అయితే సివిల్ సప్లై అధికారులు అత్యుత్సాహం చూపించి మూసివేసిన హోటల్ షట్టర్లు తెరిపించి లోపల ఉన్న నిండిన సిలిండర్లతో పాటు ఖాళీ సిలిండర్లను కూడా తీసుకెళ్లారని హోటల్ యజమానులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై హోటల్ యజమానులు అధికారుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## చౌడవరం గ్రామం లో ని శ్రీ కోదండ రామాలయం గుడి వార్షికోత్సవం, అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న మట్టా



**వేంసూర్, వుదయం**

వేంసూరు మండలం, చౌడవరం గ్రామం లో శ్రీ కోదండ రామాలయం గుడి వార్షికోత్సవ సందర్భంగా భక్తులు తో కలిసి పూజా కార్యక్రమం లో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ చౌడవరం గ్రామ ప్రజలను కలుసుకున్న...డాక్టర్ మట్టా దయానంద్. సాంస్కృతిక కార్యక్రమాలు అన్నదానం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ నల్లి బోయిన చిన్న కృష్ణ అంజమ్మ, ఉప సర్పంచ్ గొర్ల సత్యానారాయణ రెడ్డి, రామాలయ భక్త బృందం కమిటీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## రామాలయం కమిటీని సత్కరించిన వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం కమిటీ



**మధిర, వుదయం:**

రామాలయం ఉత్సవ కమిటీ చైర్మన్‌గా నియమితులైన వంగవేటి రాజశేఖర్ ని మరియు కమిటీ సభ్యులను శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా దేవాలయం ప్రాంగణంలో పూలమాలలు వేసి, శాలువాలతో సన్మానించి తమ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో రామాలయం ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించాలని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పల్లపోతుప్రసాదరావు, మిరి యాల వెంకటరమణ గుప్తా, కుంచం కృష్ణారావు, కాజా చక్రధర్ రావు, నేరెళ్ల శ్రీనివాస రావు, చెడే రామ కోటేశ్వరరావు, వేముల నవీన్కుమార్, కేతేపల్లి సురేష్, వేముల శ్రీనివాసరావు దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ జిల్లా పండితుడికి 'జ్యోతిర్వేది' బిరుదు

**ఆదిలాబాద్, వుదయం:**



విశ్వజ్యోతిష విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాల మహోత్సవం మంగళవారం నిర్వహించారు. ఈ వేడుకలో ప్రముఖ జిల్లాకు చెందిన పురోహితులు శివశ్రీ పొన్నారి సాయి కుమార్ స్వామి ఆధ్యాత్మిక సేవలకు గుర్తింపుగా సంస్థ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ మేరకు ఆయనకు జ్యోతిర్వేది బిరుదును ప్రదానం చేసి పురస్కారంతో గౌరవించారు. ధార్మిక కార్యక్రమాల్లో సాయి కుమార్ స్వామి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.

### మాదారంలో స్టోన్ క్రషర్ ఏర్పాటుపై ప్రజాభిప్రాయ సేకరణ



**జిన్నారం వుదయం**

గడ్డపోతారం మున్సిపాలిటీ మాదారంలోని 210 సర్వే నెంబర్లో కంకర క్రషర్ ఏర్పాటుపై మంగళవారం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాధురి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు, ఎన్జీవోలు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా కొందరు గ్రామస్తులు క్రషర్ ఏర్పాటును స్వాగతిస్తూ అభిప్రాయాలను అధికారులకు స్పష్టం చేశారు. కొందరు ఎన్జీవోలు క్రషర్ ఏర్పాటుపై అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఈ క్రమంలో అడిషనల్ కలెక్టర్ మాధురి కార్యక్రమం మధ్యలో నుంచి అర్ధాంతరంగా వెళ్ళిపోతుండగా ఎన్జీవోలు అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో కాస్త ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది.

# క్షయ, టీబీ రహిత జిల్లాగా మార్చేందుకు చర్యలు చేపట్టాలి: జిల్లా కలెక్టర్

**సూర్యాపేట వుదయం:**




ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో క్షయ వ్యాధి నిర్మూలన పై గాంధీ పార్క్ నుండి ప్రభుత్వ వైద్య కళాశాల వరకు నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణ, సామాజిక వ్యాప్తి జరగకుండా ఉండేందుకు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పూర్తిస్థాయి నిర్ధారణ పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్నీ పరికరాలు, పూర్తి స్థాయి చికిత్స తగిన సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రూ.20 లక్షల వ్యయంతో మొబైల్ ఎక్స్ రే మిషన్ కొనుగోలు చేసి వాటి ద్వారా జనవరి 2025నుండి జిల్లా వ్యాప్తంగా 52, 901 మందికి టీబీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగిందని వీరిలో 1741 మందికి రోగ నిర్ధారణ కాగా 1356 మందికి చికిత్స పూర్తి అయిందని ప్రస్తుతం 385మందికి చికిత్స అందిస్తున్నట్లు వివరించారు. 21 గ్రామ పంచాయితీలను టీబీ ముక్తి గ్రామ పంచాయితీలుగా గుర్తించడం జరిగిందన్నారు.జిల్లాలో కొత్త కేసులు నమోదవకుండా 21 నుండి 100 టిబి ముక్తి జిపిలుగా, టిబి ముక్తి మండలాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు టిబి వారియర్ లుగా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా క్షేత్ర స్థాయిలో అవగాహన, అనుమానితులకు పరీక్షలు నిర్వహించి లక్ష్య సాధన చేరిన పిహెచ్సీలకు రూ.లక్ష ప్రోత్సాహకాన్ని, జిల్లాలోని మూడు టీబీ యూనిట్ల అభివృద్ధి కొరకై రూ.3లక్షల చొప్పున కలెక్టర్ ప్రకటించారు. అనంతరం టిబి ముక్తి జీపీలుగా తీర్చిదిద్దిన సర్పంచులను, గ్రామ కార్యదర్శులను, వైద్య సిబ్బందిని ప్రశంసా పత్రాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో డాక్టర్ వెంకటరమణ, ఆర్డీవో వేణు మాధవ్, ప్రస్తుత ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రసిద్, డాక్టర్ నాజియా తబస్సుమ్, హెచ్వోడిలు డాక్టర్ గురు రాజు, డాక్టర్ ఈశ్వరమ్మ, డాక్టర్ శ్రీకాంత్ భట్, డాక్టర్ జనార్దన్, పల్మనాలజిస్ట్ డాక్టర్ వెంకట పాపిరెడ్డి, డిప్యూటీ డియంహెచ్ఓలు డాక్టర్ జి చంద్రశేఖర్, డాక్టర్ మాధవ్ కుమార్,, వైద్యాధికారులు, ఇతర వైద్య సిబ్బంది. ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# చండూరుకు టీపీఎస్ కోరుతూ బిఆర్ఎస్ వినతి

**చండూరు, వుదయం**



నల్గొండ జిల్లా చండూరు పట్టణంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ (టీపీఎస్) ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ పార్టీ పట్టణ, మండల కమిటీ నాయకులు ఆర్డీవో కార్యాలయంలో డీఏవో పద్మకు వినతిపత్రం అందజేశారు.రాష్ట్ర ప్రభుత్వం 2026-27 విద్యా సంవత్సరం నుంచి ఆధునిక వసతులతో 100 టీపీఎస్ పాఠశాలలను ప్రారంభించనున్న నేపథ్యంలో చండూరులోనూ ఒకటి ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ పాఠశాలలు ప్రీ-ప్రైమరీ నుంచి 12వ తరగతి వరకు (కేజీ టు పీజీ) విద్యను అందించనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఏఐ ఆధారిత బోధన, ఉచిత అల్పాహారం, పూర్తి స్టూడెంట్ కిట్‌లు కల్పిస్తూ ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా నాణ్యమైన విద్యను అందించనున్నట్లు పేర్కొన్నారు.ఈ పథకానికి రాష్ట్ర బడ్జెట్‌లో రూ.500 కోట్లు కేటాయించగా, అత్యాధునిక తరగతి గదులు, డిజిటల్ లెర్నింగ్ సదుపాయాలు, క్రీడా మైదానాలు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. చండూరు హైస్కూల్ అన్ని విధాలా అర్హత కలిగి ఉందని, ఇక్కడ టీపీఎస్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఇతర మండలాల్లో మోడల్ స్కూల్స్, గురుకులాలు, ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఉన్నప్పటికీ, చండూరు కేంద్రంలో నాణ్యమైన ప్రభుత్వ పాఠశాల లేకపోవడం వల్ల టీపీఎస్ అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొత్తపార్టీ సతీష్,5వ వార్డు కౌన్సిలర్ కొండ్రెడ్డి మధు, మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, బొడ్డు సతీష్ గౌడ్, చొప్పరి దశరథ యాదవ్,కర్నాటి మల్లేష్, ఇరిగి గురునాథం, ఇరిగి రామకృష్ణ, ఇడికోజు నాగరాజు, రాపోలు జగదీష్, ఎండి గౌస్, ఎండి అబ్దుల్, నాగార్జున, భూతరాజు వెంకన్న, పడసనబోయిన పాండు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పించాలి**

**బీఆర్ఎస్వీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తమగొండ రాజశేఖర్**

బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం నేపథ్యంలో విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేసి, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ముందుకు వస్తున్న బీఆర్ఎస్వీ నాయకులపై ప్రభుత్వం కక్షపూరిత చర్యలకు దిగుతోంది. ఈ క్రమంలో బీఆర్ఎస్వీ షాద్ నగర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తమగొండ రాజశేఖర్‌ను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం తీవ్ర ఆగ్రహానికి గురిచేస్తోంది. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ తమ హక్కుల కోసం ప్రశ్నించే స్వేచ్ఛ ఉన్నప్పటికీ, ఈ ప్రభుత్వం మాత్రం ఆ స్వేచ్ఛను అణచివేయడానికి అక్రమ అరెస్టుల పాలిటి అవుతోంది. ఇలాంటి చర్యల ద్వారా ప్రజల గొంతు నొక్కివేయాలని ప్రయత్నించినా, పెరుగుతున్న ప్రజా వ్యతిరేకతను ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్డుకోలేరు. విద్యార్థుల భవిష్యత్తుతో సంబంధం ఉన్న ఫీజు బకాయిల సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, ఇచ్చిన హామీలైన ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పించాలని బీఆర్ఎస్వీ నాయకులు డిమాండ్ చేశారు.

# మూడు రోజుల పాటు భారీ వర్షాలు..

**శంకర్‌పల్లి, వుదయం**



తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు విపరీతంగా మారుతున్నాయి. గత కొన్ని రోజులుగా ఎండలు తీవ్రంగా మండుతుండగా, అకస్మాత్తుగా అకాల వర్షాలు కురవడం ప్రజలను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఈ మార్పులు సాధారణంగా వేసవి ప్రారంభంలో అరుదుగా కనిపిస్తాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు ఇప్పటికే కోత దశలో ఉన్న పంటలపై ఈ వర్షాల ప్రభావం ఎలా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారు. మరోవైపు పట్టణ ప్రాంతాల్లో ప్రజలు వేడిని తట్టుకోలేక ఇబ్బందులు పడుతుండగా, ఈ వర్షాలు కొంత ఉపశమనం కలిగిస్తున్నాయి. అయితే వర్షాలు అనూహ్యంగా పడటం వల్ల ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంలో విఫలమవుతున్నారు. వాతావరణ శాఖ ఈ పరిస్థితులను సమగ్రంగా విశ్లేషించి, రాబోయే మూడు రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా అధికారుల సూచనలు పాటించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. వాతావరణ మార్పులు భవిష్యత్తులో మరింత తీవ్రంగా ఉండే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఉపరితల ఆవర్తనం మరియు ద్రోణి ప్రభావం ప్రస్తుతం ఈ వర్షాలకు ప్రధాన కారణంగా మారింది. ఆంధ్రప్రదేశ్ సముద్ర తీర ప్రాంతాల్లో ఏర్పడిన ఈ వాతావరణ వ్యవస్థలు క్రమంగా తెలంగాణ వైపు విస్తరిస్తున్నాయి. ఈ కారణంగా వాతావరణంలో అస్థిరత పెరిగి, ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ముఖ్యంగా మధ్యాహ్నం తర్వాత గాలుల వేగం పెరిగి సాయంత్రం సమయంలో వర్షాలు అధికంగా పడే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ పరిస్థితులు కొన్నిసార్లు ఒక్కసారిగా మారి భారీ వర్షాలకు దారితీయవచ్చు. ద్రోణి ప్రభావం కారణంగా మేఘాలు వేగంగా ఏర్పడి, తక్కువ సమయంలో ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశముంది. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ నిరంతరం పరిస్థితులను పర్యవేక్షిస్తూ హెచ్చరికలు జారీ చేస్తోంది. ప్రజలు ఈ హెచ్చరికలను సీరియస్‌గా తీసుకుని అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఇప్పటికే వర్షాల ప్రభావం కనిపించడం ప్రారంభమైంది. ముఖ్యంగా ఉత్తరాంధ్ర, గోదావరి ప్రాంతాల్లో మేఘావృత వాతావరణం నెలకొని ఉంది. మన్యం, అల్లూరి సీతారామరాజు, పోలవరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, గుంటూరు, శ్రీ సత్యసాయి, కడప, అన్నమయ్య జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి జల్లులు కురవగా, మరికొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు నమోదయ్యే అవకాశముంది. పిడుగులు పడే ప్రమాదం కూడా ఉండటంతో రైతులు, కార్మికులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా పంట పొలాల్లో పని చేస్తున్న వారు వర్షాల సమయంలో రక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యవసాయ రంగంపై ఈ వర్షాల ప్రభావం మిశ్రమంగా ఉండవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.తెలంగాణ రాష్ట్రంలో కూడా వర్షాల ప్రభావం క్రమంగా పెరుగుతోంది. ఇప్పటికే కొన్ని జిల్లాల్లో వర్షాలు నమోదవడంతో వాతావరణం చల్లబడింది. అయితే రాబోయే రోజుల్లో ఈ ప్రభావం మరింత పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది.

## రైతు భరోసా దరఖాస్తుకు నేడే చివరి తేదీ- ఏడీఏ శాంతి నిర్మల




**యాదాద్రి భువనగిరి / వుదయం:**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 25వ తేదీ (బుధవారం) సాయంత్రం వరకు మాత్రమే గడువు ఉందని యాదగిరిగుట్ట ఏడీఏ శాంతి నిర్మల తెలిపారు. మంగళవారం మోటకొండూరు మండలంలోని చాడ రైతు వేదిక క్లస్టర్‌లో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె పాల్గొని మాట్లాడారు.రైతు భరోసా పథకానికి అర్హులైన రైతులందరూ నిర్ణీత గడువు లోగా తమ దరఖాస్తులను ఏఈఓ లకు సమర్పించాలని ఏడీఏ సూచించారు. నేడే చివరి తేదీ కావడంతో రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. గడువు ముగిసిన తర్వాత వచ్చే దరఖాస్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ పరిగణనలోకి తీసుకోము అని ఆమె స్పష్టం చేశారు. రైతులు తమ వివరాలను సరిచూసుకుని సకాలంలో దరఖాస్తు పూర్తి చేయాలని కోరారు. అనంతరం నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ లో భాగంగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులతో ఆమె ప్రత్యేకంగా సంభాషించారు. రసాయన ఎరువులు వాడకుండా పండించే పంటల వల్ల కలిగే ఆరోగ్య, ఆర్థిక లాభాలను వివరించారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్న ఏడీఏ, వారికి ప్రభుత్వం నుంచి అందే ప్రోత్సాహకాలపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో ఏఈఓ డి. వెంకటేష్, సీఆర్‌పీలు స్రవంతి, లత, ముత్తిరెడ్డిగూడెం ఉపసర్పంచ్ వెంకన్న, రైతులు కంది వెంకట్ రాంరెడ్డి, ఈరగని శ్రీనివాస్, భూపాల్ రెడ్డి, సంజీవరెడ్డి, బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో పరిశ్రమలకు అనుమతులు ఇవ్వాలి.. జిల్లా కలెక్టర్




**సూర్యాపేట, వుదయం:**

జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు సకాలంలో అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో డీఐపీసీ, టీఎస్ ఐపాస్ కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్తపరిశ్రమల ఏర్పాటుకు దరఖాస్తులను పరిశీలించి సింగల్ విండో ద్వారా అనుమతులు మంజూరు చేయాలన్నారు. జిల్లాలో 36 పరిశ్రమలకు గాను 63 అప్రూవల్స్ వివిధ శాఖల ద్వారా వచ్చాయని వాటిని అధికారులు క్షేత్ర స్థాయి లో పరిశీలించి సంబంధిత అధికారులు నిబంధనల మేరకు ఆమోదించాలని కలెక్టర్ సూచించారు. ఎస్సీ, ఎస్టీ సంబంధించిన టీప్రైడ్ పథకం కింద 82 యూనిట్లు మంజూరు చేస్తూ తీర్మానించామన్నారు.

ఈ సమావేశం లో ఎస్.పి.నరసింహ, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ టి. సీతారాం, కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ బి. యాదగిరి, డి.పి.ఓ. కె. యాదగిరి, యస్. సి డెవలప్మెంట్ అధికారి దయానంద రాణి, యస్. టి డెవలప్మెంట్ అధికారి కె. శంకర్, ఫ్యాక్టరీస్ ఇన్స్పెక్టర్ శ్రీదేవి తదితర అధికారులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల పరిష్కార చర్యలను వేగవంతం చేయాలి

### -జాతీయ రహదారుల విస్తరణలో భూ సేకరణ త్వరగా పరిష్కరించాలి- జిల్లా కలెక్టర్

**మంచిర్యాల, వుదయం**



జిల్లాలో జాతీయ రహదారుల విస్తరణలో భాగంగా చేపట్టిన భూసేకరణకు సంబంధించి దరఖాస్తుల పరిష్కారం పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు తో కలిసి సందర్శించి దరఖాస్తుల పరిష్కారం వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధిలో భాగంగా భారత జాతీయ రహదారుల సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టిన 63, 163జి రహదారుల ఏర్పాటులో భాగంగా జిల్లాలోని ప్రాంతాలకు సంబంధించిన దరఖాస్తుల పరిష్కార చర్యలను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లి మున్సిపాలిటీలో పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యం..

**శంకర్‌పల్లి, వుదయం**



శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ మంగళవారం ప్రత్యేక శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలో పెరుగుతున్న మురుగునీటి సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ముఖ్యంగా వర్షాల నేపథ్యంలో కాలువలు మూసుకుపోవడం, చెత్త పేరుకుపోవడం వంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు కలిసి సమన్వయంతో పని చేయడం విశేషం. పట్టణ పరిశుభ్రత కోసం తీసుకుంటున్న ఈ చర్యలు ప్రజల్లో అవగాహన పెంచుతున్నాయి.7వ వార్డు కౌన్సిలర్ బండ్లగూడెం ప్రశాంత్ ఆధ్వర్యంలో ఈ శుభ్రత కార్యక్రమం నిర్వహించబడింది. ఆయన స్వయంగా పర్యవేక్షిస్తూ పనులను ముందుకు నడిపించారు. కాలువల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించడంతో పాటు, మురుగునీటి ప్రవాహం ఎక్కడా ఆగకుండా చూసేలా చర్యలు తీసుకున్నారు. మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో పనులు వేగంగా కొనసాగించడంతో ప్రాంతంలో పరిశుభ్రత మెరుగుపడింది. ముఖ్యంగా ఇళ్ల సమీపంలో ఉన్న కాలువలు శుభ్రం చేయడంతో స్థానికులకు ఉపశమనం లభించింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ ప్రశాంత్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య రక్షణలో పరిశుభ్రత కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. మురుగునీరు నిల్వ ఉండటం వల్ల దోమలు పెరిగి వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అందుకే కాలువలను తరచూ శుభ్రం చేయడం, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మున్సిపాలిటీ తరఫున కూడా పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు.

